

సిద్దిపేట కోమటి చెరువుపై బతుకమ్మ ఆడుతున్న మహిళలు



సిద్దిపేట కోమటి చెరువు వద్ద మహిళలతో కలిసి ప్రసాదం తింటున్న మంత్రి హరీశ్‌రావు

## సీఎం కేసీఆర్ పాలనలో
# తెలంగాణ సుభిక్షం

- రాష్ట్రవ్యాప్తంగా నిండుకుండలా చెరువులు, కుంటలు
- సమైక్య రాష్ట్రంలో కరెంటు కోతలు
- ప్రకృతి, పూలను పూజించే గొప్ప సంస్కృతి మనది
- సీఎం కేసీఆర్ పాలనలో ప్రగతి పథంలో తెలంగాణ
- సిద్దిపేట కోమటి చెరువు వద్ద బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మంత్రి హరీశ్‌రావు దంపతులు

సిద్దిపేట, అక్టోబర్ 22 : ఎండాకాలాన్ని వానకాలంగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా ఆదివారం సిద్దిపేట కోమటి చెరువు వద్ద జరిగిన వేడుకల్లో తన సతీమణి శ్రీనితతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రగతి పథంలో దూసుకుపోతున్నదన్నారు. ప్రభుత్వం బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వస్తున్నదని తెలిపారు. సమైక్య పాలనలో చెరువులు, కుంటల్లో బతుకమ్మలు నిమజ్జనం చేయడానికి నీళ్లు ఉండేవి కాదన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో చెరువులు, కుంటలు నిండుకుండలా ఉన్నాయన్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు ఆనందోత్సవాల మధ్య జరుపుకొంటున్నారన్నారు. మహిళల కోసం సీఎం కేసీఆర్ ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ప్రజల ఆశీస్సులతో సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో నిలిపారన్నారు. ప్రకృతి, పూలను పూజించే గొప్ప సంస్కృతి మనది అన్నారు. కోమటి చెరువు వద్ద మంత్రి ప్రజలతో వారు తెచ్చిన సద్దులు, ఫలహారాలు కలిసి ఆత్మీయతను పంచుకున్నారు.

**జిల్లా ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు..**

విజయ దశమి (దసరా) పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు మంత్రి హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ అన్నింటా శుభం చేకూరాలని, తెలంగాణ ప్రజల జీవితంలో దసరాను మించిన పండుగ లేదన్నారు. దసరా పండుగలో మన సంప్రదాయం, సంస్కృతితోపాటు ఆత్మీయత ఉందన్నారు. ఈ పర్వదినాన్ని ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.



సిద్దిపేట కోమటి చెరువు వద్ద బతుకమ్మలతో మంత్రి హరీశ్‌రావు



మహిళలకు వాయినం ఇస్తున్న మంత్రి హరీశ్‌రావు సతీమణి శ్రీనిత

## బతుకమ్మ పండుగకు
# ప్రపంచస్థాయిలో కీర్తి

దుబ్బాక, అక్టోబర్ 22 : దుబ్బాక నియోజకవర్గంలో ఆదివారం సద్దుల బతుకమ్మ పండుగ ఘనంగా జరుపుకొన్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మ ఆడారు. దుబ్బాక పట్టణంలో మున్సిపల్ ఆధ్వర్యంలో పోచమ్మ దేవాలయం వద్ద వేదికను ఏర్పాటు చేశారు. మహిళలు బతుకమ్మ ఆటపాటలతో పాటు కోలాటాలు ఆడారు. అనంతరం స్థానిక పెద్ద చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. వెంట తెచ్చుకున్న సద్దులను బంధుమిత్రులతో కలిసి ఆరగించారు. దుబ్బాకలో బతుకమ్మ సంబురాల్లో మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి తన సతీమణి మంజులతతో కలిసి పాల్గొన్నారు. ఎంపీ సతీమణి మహిళలతో కలిసి ఆడారు. ఆమెతోపాటు మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితారెడ్డి, కౌన్సిలర్లు బతుకమ్మ ఆటపాటలలో పాల్గొన్నారు. దుబ్బాక మండలం పోతారం గ్రామంలో ఎంపీపీ కొత్త పుష్పలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుబ్బాక ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.



దుబ్బాకలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పూలను పూజించే గొప్ప సంస్కృతి మనది అన్నారు. సమైక్యాంధ్ర పాలనలో బతుకమ్మ పండుగను నిర్వీర్యం చేశారన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో బతుకమ్మ పండుగకు ప్రపంచస్థాయిలో గుర్తింపు వచ్చిందన్నారు. రాష్ట్రంలో మళ్లీ వచ్చేది కేసీఆర్ సర్కారేనని, స్పష్టం చేశారు. ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు రాజమౌళి, వడ్లకొండ శ్రీధర్, ఎల్లారెడ్డి, కిషన్‌రెడ్డి, పులిగారి ఎల్లం పాల్గొన్నారు.



దుబ్బాకలో సద్దుల బతుకమ్మ వేడుకలో పాల్గొన్న మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి



దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

### ఎర్రచెరువు వద్ద బతుకమ్మ సంబురాలు

*-పాల్గొన్న మంత్రి హరీశ్‌రావు*

సిద్దిపేట కమాన్, అక్టోబర్ : సిద్దిపేట పట్టణంలోని ఎర్రచెరువు వద్ద నిర్వహించిన బతుకమ్మ సంబురాల్లో మంత్రి తన్నీరు హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మలతో వచ్చిన మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. కట్ట పొడవునా నడుచుకుంటూ వెళ్లారు. మధ్యమధ్యలో ప్రజలను, మహిళలను ఆప్యాయంగా పలకరించారు. చిన్నారులతో సెల్ఫీలు దిగారు. మంత్రి హరీశ్‌రావు రావడంతో అందరూ సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బందారం శ్రీలత రాజు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS

పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.

ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657